- ఢిల్లీ కొత్త సీఎంగా ఆతిశీ ప్రమాణం
- హెచ్ఐవీ మహిళతో కర్ణాటకలో హనీట్రాప్
- హెచ్ఐవీ మహమ్మారికి టీకా వచ్చేసింది!
- గ్రీన్‌కార్డుల కాల పరిమితి పొడిగింపు
- పరీక్షల్లో అక్రమాలు.. మొబైల్ ఇంటర్నెట్ బంద్

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

ఆదివారం SUNDAY 22.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 88 ‖ వెల (Price) రూ.8.00

పంచమి

ఆదివారం, సూర్యోదయం: 6-05, సూర్యాస్తమయం: 6-12. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి పగలు 3-44 వరకు. నక్షత్రం: కృత్తిక రాత్రి 11-02 వరకు. వర్జ్యం: పగలు 11-50 నుంచి పగలు 1-19 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-07 నుంచి సాయంత్రం 6-11 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-34 నుంచి సాయంత్రం 5-22 వరకు. అమృతకాలం: రాత్రి 8-47 నుంచి రాత్రి 10-17 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ఇందిరమ్మ భూములకు కార్పొరేట్ చెర

ఫోర్త్ సిటీ.. 'ఫ్యూచర్' ట్రేడింగ్!

ఓఆర్ఆర్, వంద ఫీట్ల రోడ్డు, ఫోర్త్‌సిటీ రాకతో దళితుల భూముల ధరలకు రెక్కలు

600 కోట్ల విలువైన 'లావణి' భూములకు పట్టా!

రికార్డుల్లో లేని 12 ఎకరాలు సహా 48 ఎకరాలు వీఆర్‌కే డెవలపర్స్, ఇతరులకు బదలాయింపు



ప్రత్యేక కథనం 4

**పీవోటీ కింది రెండెకరాలు సర్కారువని కొనసాగింపు.. మంఖాల్‌లో కొనసాగుతున్న రెవెన్యూ విచారణ**

**భూమి చుట్టూ రేకుల ప్రహరీ కట్టిన కంపెనీ.. ఉద్దేశపూర్వకంగా రికార్డులు మాయమంటూ ప్రచారం**

### పెద్దల సహకారంతో చేతులు మారిన రూ.కోట్లు

**ఈ భూదందాకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి**

**91827 77711**

హైదరాబాద్ సిటీబ్యూరో/ ప్రధాన ప్రతినిధి/మహేశ్వరం, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ): అవి ఇందిరమ్మ కాలంలో భూమిలేని నిరుపేదలు వ్యవసాయం చేసుకొని జీవనోపాధి పొందుతారనే సదుద్దేశంతో ఇచ్చిన భూములు! లబ్ధిదారులందరూ దళితులు! ఇప్పుడా భూముల సమీపంలోనే ఔటర్ రింగు రోడ్డు, వంద ఫీట్ల రోడ్డు రావడం, అంతకుమించి కొన్ని కిలోమీటర్ల దూరంలోనే ఇక్కడ ఫోర్త్ › 3వ పేజీలో



### ఫార్మాసిటీ అక్కడే ఉంటుందా.. లేదా?

- హైకోర్టు సూటి ప్రశ్న.. నీళ్లు నమిలిన ప్రభుత్వం
- అఫిడవిట్ వేస్తామని అడ్వకేట్ జనరల్ జవాబు
- సోమవారమే చెప్పాలని న్యాయస్థానం ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ రద్దు కాలేదని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. కానీ, మేడిపల్లిలోనే ఫార్మాసిటీని కొనసాగించేదీ లేనిదీ స్పష్టత ఇవ్వకపోవడంతో న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశంపై ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని, మేడిపల్లిలో సేకరించిన భూముల్లోనే ఫార్మాసిటీని కొనసాగిస్తారో లేదో చెప్పడానికి ఎన్ని వాయిదాలు తీసుకుంటారని నిలదీసింది. ఫార్మాసిటీ భూములపై ధరణిలో లావాదేవీలకు అనుమతించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లాకు చెందిన డీవీవీ సత్యకొండలరాయ తదితరులు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ శనివారం విచారణ జరిపారు. ఫార్మాసిటీ వివరాలను సమర్పించేందుకు మరోసారి గడువు ఇవ్వాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోరగా.. అందుకు న్యాయమూర్తి నిరాకరించారు. ఫార్మాసిటీ రద్దయినట్టు పత్రికల్లో వచ్చిన కథనాలను పిటిషనర్లు సమర్పించినప్పటికీ ప్రభుత్వం మాత్రం స్పష్టత › 8వ పేజీలో



### శుద్ధపూసలైతే సీబీఐ విచారణ కోరండి

- రీజినల్ రింగ్ రోడ్డుపై కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేదు › 3
- అలైన్‌మెంట్ మార్పుపై సూటిగా సమాధానాలు చెప్పండి : వేముల



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో పల్లా రాజేశ్వర్‌రావు, మధుసూదనాచారి

## బామ్మర్దికి అమృతం!

### సీఎం బంధువుకు రూ.1000 కోట్ల పనులు

- **అమృత్ టెండర్లలో భారీ అవినీతి.. అర్హత లేకున్నా 8,888 కోట్ల పనులు**
- **బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయం.. టెండర్లపై విచారణ జరిపించాలి**
- **ఆఫీస్ ఫర్ ప్రాఫిట్ చట్టం కింద సీఎం రేవంత్‌రెడ్డి పదవి కోల్పోవడం పక్కా**
- **కుంభకోణాలను ఒక్కొక్కటిగా బయటపెడతాం: మాజీ మంత్రి కేటీఆర్**

> ఐహెచ్‌పీ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డంపెట్టుకుని రేవంత్‌రెడ్డి, సృజన్‌రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. 2 కోట్ల సృజన్‌రెడ్డి కంపెనీ రూ. 1000 కోట్ల పనులు, పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన ఐహెచ్‌పీ రూ. 200 కోట్ల పనులు చేయడం ఏంటి? బావమరిది కండ్లలో సంతోషం నింపడం కోసమే రేవంత్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. తన ఇంట్లో లంకెబిందెలు నింపుకోవడం కోసమే అక్రమ టెండర్లకు తెరలేపారు.
>
> -కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి అర్హతలేకపోయినా వేయి కోట్ల పనులను అప్పగించారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ టెండర్లలో రూ.8,888 కోట్ల అవినీతి జరిగిందని, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విచారణ జరిపించి టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులకు టెండర్లు దక్కేలా చేసిన రేవంత్‌రెడ్డి.. ఆఫీస్ ఫర్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం ప్రకారం పదవి కోల్పోతారని పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో శాసనమండలి ప్రతిపక్ష నేత ఎస్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, వీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అమృత్ టెండర్లపై కేంద్రం విచారణ చేయకుంటే బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కు అయినట్టే › 2వ పేజీలో




### రైతుబంధు ఎగ్గొట్టినట్టేనా? › 2

కౌలు రైతులను మోసం చేసిన కాంగ్రెస్.. ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలి

హెరిటేజ్ కోసమే రైతులకు విజయ డెయిరీ బకాయిలు ఇవ్వటం లేదు: నిరంజన్‌రెడ్డి

## రాష్ట్రంలో గట్టి టాక్స్!



### మి(ని)స్టర్ 8 పర్సెంట్!

**కొన్ని పనులకు 20 శాతం ఇచ్చుకుంటున్న కాంట్రాక్టర్లు**

**'మేడమ్'ను కలిస్తే పని పక్కా**

### పెద్దాయనతో చెప్పించుకున్నా పైసలు ముట్టాల్సిందే

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఆర్థిక శాఖ బిల్లుల మంజూరు హాట్ టాపిక్‌గా మారింది. తమ శాఖల పరిధిలో బిల్లులు మంజూరు కావడం లేదని, తాము సిఫార్సు చేసినా చిన్న కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు రావడం లేదని క్యాబినెట్ సమావేశంలో మంత్రులు అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. రూ. 5-10 లక్షలకు కూడా ఆర్థికశాఖ మంత్రి వైపే చూడాలా? ఇలా అయితే మాకు మంత్రి పదవులు ఎందుకు? అని ఒకరిద్దరు గట్టిగానే మాట్లాడినట్టు సచివాలయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతున్నది. ఒకవైపు అమాత్యుల ఆవేదన ఇలా ఉండగా బిల్లుల విషయంలో ఒకటి కాదు.. రెండు కాదు.. వందల కోట్లు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నిప్పు లేనిదే పొగ రాదు అన్నట్టు ఆర్థికశాఖలో జరుగుతున్న వసూళ్ల గురించి గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది నెలలే అయింది. కొత్తగా పరిపాలన అనుమతులు ఇచ్చి ప్రారంభించిన పెద్ద ప్రాజెక్టులేవీ లేవు. కానీ, గత ప్రభుత్వంలో మొదలైన ప్రాజెక్టులు పూర్తి అవుతుండటంతో కాంట్రాక్టర్లు బిల్లుల కోసం ఆర్థికశాఖ చుట్టూ తిరుగుతున్నారు. కాంట్రాక్టర్లు మాత్రమే కాదు.. ప్రభుత్వ ఉద్యోగులు › 11వ పేజీలో

### ఉదయమే పైరవీలు!

**నేరుగా అధికారులకు ఫోన్ చేస్తున్న 'నీడ'**

- **పెద్దసార్ పీఏనంటూ ఐఏఎస్‌లు, హెచ్‌వోడీలకు కాల్స్**
- **వెంటనే ఫైల్ క్లియర్ చేయాలంటూ ఆదేశాలు**
- **సదరు వ్యక్తిపై అధికారవర్గాల్లో జోరుగా చర్చ**
- **గతంలో ఓ కేసులో నిందితుడిగా అనుమానాలు**

హైదరాబాద్. సెప్టెంబర్ 21,(నమస్తే తెలంగాణ):'హలో..సర్.. నేను ....సర్ పీఏను మాట్లాడుతున్న.. మీకు ఆ 50 కోట్ల బిల్ రిలీజ్ చేయాలని చెప్పి వారం రోజులైంది. ఇప్పటివరకు క్రెడిట్ కాలేదు. ఏంది ప్రాబ్లం.. ఇంత రిక్వెస్ట్‌గా చెబుతున్నా మీరు పట్టించుకోవట్లే.. ఇంకొకాయన బిల్లులు ఒక్క రోజులనే రిలీజ్ చేసిండ్రట. మా బిల్స్‌కు ఏంటి ఇబ్బంది. ఇట్లైతే కష్టం. సర్ వెరీ సీరియస్ ఆన్ దిస్ ఇష్యూ..' మరొకసారి ఫోన్ రాకుండా చూసుకోండ్రి.. ఆ బిల్ ఫాస్ట్‌గా రిలీజ్ చేయండి. 'కలెక్టర్ గారు..! నమస్తే.. నేను ...సర్ › 11వ పేజీలో



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సాగర్ ఎడమ కాల్వకు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం హట్యాతండా వద్ద గండిపడింది. దానికి మరమ్మతులు పూర్తవటంతో శనివారం నుంచి సాగు నీటిని విడుదల చేయాలని అనుకునేలోగానే పాలేరు వద్ద యూటీ ప్రాంతంలో మరో గండిపడింది.

### సాగర్ కాల్వకు మరోచోట గండి › 11

పాలేరు వద్ద మరమ్మతు చేసిన యూటీ పక్కన కూలిన వాల్

**ట్రయల్ రన్ నీటిని నిలిపివేసిన ఇరిగేషన్ అధికారులు.. ఆదివారం రాత్రి వరకు నీరందిస్తాం: సీఈ విద్యాసాగర్**

### అంగట్లో రేషన్ డీలర్ పోస్టులు

పోస్టులు అమ్ముకుంటున్నారన్న కాంగ్రెస్ కార్యకర్త

హస్తం కండువా కప్పుకుంటేనే రేషన్ దుకాణం

బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ సీనియర్ నేత కక్ష


› 10



నాలుగు నెలలుగా పెండింగులో ఉన్న పాల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ కల్వకుర్తి పాలశీతలీకరణ కేంద్రం ఎదుట కల్వకుర్తి-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న పాడి రైతులు

### పాడి రైతులకు పొగ

- పైవేటు డెయిరీలకు వెళ్లేలా కుట్రలు
- మూడు నెలలుగా బిల్లుల చెల్లింపులు బంద్
- విజయ డెయిరీ బకాయిలు 150 కోట్లు
- ప్రభుత్వంపై పాడి రైతుల పోరుబాట › 11
- 26న ధర్నాచౌక్‌లో భారీ ధర్నాకు పిలుపు



### మరో రైతు ఆత్మహత్య


› 11

**పంట పెట్టుబడుల కోసం రూ.4 లక్షల అప్పు**

**అప్పుల బాధ భరించలేక తీవ్ర మనస్తాపం**

**పొలంలో చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణం**

**మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలో విషాదం**



### సింగరేణి బోనస్‌పై సర్కారు బోగస్

- **కార్మికుల బోనస్ ప్రకటనలో దాగిన చేదునిజం**
- **లాభాల్లో 50 శాతం కోత విధించిన ప్రభుత్వం**
- **కార్మికుల చెమటకు సెల్యూట్ చేసింది కేసీఆరే**
- **నికరలాభాల్లో నుంచే 33 శాతం బోనస్ ఇవ్వాలి**
- **మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**



> సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని స్వరాష్ట్రంలో నాటి సీఎం కేసీఆర్ ఎంతో ఉదారంగా వ్యవహరించారు. రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాది (2014-15)లోనే సింగరేణి లాభాల నుంచి కార్మికులకు 21 శాతం వాటాను ప్రకటించారు. నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను లాభాల బాట పట్టించి కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను ఇస్తూ సింగరేణి కార్మికుల చెమటకు సెల్యూట్ చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కార్‌దే.
>
> - మాజీ మంత్రి హరీశ్‌రావు

› 10

- మా వాటా మాగ్గావాలె...



ప్రభుత్వం ప్రకటించిన లాభాల వాటాపై గనిలో ఐఎన్‌టీయూసీ నాయకులను ప్రశ్నిస్తున్న సింగరేణి కార్మికులు

### లాభాల్లో వాటాకు కోతెందుకు? › 10

**కాసిపేట 2 ఇంక్లైన్ గని కార్మికుల ప్రశ్నలవర్షం**

**ఐఎన్‌టీయూసీ నేతలను నిలదీసిన కార్మికులు**

**జవాబు చెప్పలేక మిన్నకుండిపోయిన నేతలు**